గ్రూప్-2 హాజరు శాతం ఎంత..!

మామిళ్ళగూడెం, డిసెంబర్ 15: ''ఇదేం ప్రశ్న..? అధికారులను అడిగితే చెబుతారుగా..!'' అనుకుంటున్నారు కదూ..!! అడిగితే కాదు, ఎవరూ అడగకపోయినా చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. వారు మాత్రం ఈ సమాచారాన్ని వెల్లడించకుండా రహస్యంగా ఉంచారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన గ్రూప్-2 రెండు సెషన్లకు జిల్లావ్యాప్తంగా ఎంతమంది అభ్యర్థులు హాజరయ్యారో, ఎంతమంది గైర్హాజరయ్యారో సంబంధిత అధికారులు అధికారికంగా వెల్లడించాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో హాజరు శాతాలు వెల్లడయ్యాయి. ఒక్క ఖమ్మం జిల్లాలోని హాజరు శాతం వివరాలను ఇక్కడి అధికారులు 'రహస్యంగా' ఉంచారు. జిల్లాలోని 85 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 28,101 మంది అభ్యర్థులు హాజరవుతారని అధికారులు ముందురోజే ప్రకటించారు.

పరీక్షలకు హాజరైన అభ్యర్థులు

ఇంతవరకూ బాగానే ఉంది. కానీ, ఆదివారం రోజున పరీక్ష ముగిసిన తర్వాత ఎంతమంది అభ్యర్థులు హాజరయ్యారు..? మరెంతమంది గైర్హాజరయ్యారు..? హాజరుశాతం ఎంత..? ఇత్యాది వివరాలను సంబంధిత అధికారులు అధికారికంగా ప్రకటించలేదు. పోటీ ఏ స్థాయిలో ఉందో అంచనా వేసేందుకు ఈ వివరాల కోసం అభ్యర్థులు ఆసక్తిగా, ఆతృతగా ఎదురు చూస్తుంటారు. ఈ జిల్లాలోని సంబంధిత అధికారులు మాత్రం ఈ సమాచారాన్ని

వెల్లడించకుండా ఎందుకు 'రహస్యం'గా ఉంచుతున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. సోమవారం కూడా గ్రూప్-2 జరగనుంది.

కరుణగిరిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

వేడుకలకు హాజరైన బిషప్ సగిలి ప్రకాశ్

ఖమ్మం రూరల్, డిసెంబర్ 15 : మండల పరిధిలోని కరుణగిరిలో ఆదివారం లెయిటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఖమ్మం మేత్రాస బిషప్ సగిలి ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఫాదర్స్, మత విశ్వాసులు బిషప్‌ను సన్మానించారు. అనంతరం బిషప్ సందేశమిచ్చారు. ప్రభువు వచ్చి ఉన్నాడని, సర్వ మానవాళికి శాంతి సమాధానం ఇస్తున్నాడన్నారు. ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలన్నారు. కార్యక్రమంలో కరుణగిరి ఫాదర్ మాథ్యు వరప్రసాదరాజు, ఫాదర్స్ విజయ్, మత్తమలా ప్రసాద్, కొమ్ము ప్రసాద్, ఆంథోని, చార్లెస్, జయరాజ్, సుదర్శన్‌రావు, ప్రభాకర్, వీరబాబు పాల్గొన్నారు.

వైరాలో..

వైరాటౌన్, డిసెంబర్ 15 : స్థానిక ఆర్‌సీఎం చర్చిలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ క్రీస్తు జన్మదిన వేడుకలను ప్రతి క్రైస్తవుడు ప్రేమ, శాంతి, సహనంతో జరుపుకోవాలని సూచించారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫాదర్ మాదాసు రాజు, చర్చి సభ్యులు తప్పెట రవి, జగదీష్, శ్రీకాంత్, జోజి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

'పాలెం'లో పువ్వాడ పర్యటన

రఘునాథపాలెం, డిసెంబర్ 15: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం రఘునాథపాలెం మండలంలోని పంగిడి, ఈర్లపూడి గ్రామాల్లో పర్యటించారు. ఎంపీటీసీ మాజీ మెంబర్ బోడా ద్వాలి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ కుటుంబానికి రూ.10వేలు అందించారు. ఈర్లపూడిలో ఇటీవల మృతిచెందిన గుగులోతు పాండ్య నాయక్ దశదిన కర్మకు హాజరయ్యారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అజ్మీరా వీరూనాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఖమ్మంలో ఇటీవల మృతిచెందిన చెరుకూరి సత్యంబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

మధిర : పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

మధిర, డిసెంబర్ 15 : స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కళ్యాణ మండప అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, లక్ష్మీనరసింహారావు, చంద్రశేఖర్, నరసింహమూర్తి, కృష్ణారావు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం, డిసెంబర్ 15 : ఎర్రుపాలెం మండల వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీసెంటర్‌లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కొప్పు పరమేశ్వరరావు హాజరై వారితో లక్కిడీప్ నిర్వహించి బహుమతులు అందజేశారు. పేద మహిళ బాణాల కృష్ణకుమారికి అధ్యక్షుడు దుపుకుంట్ల వెంకటఅప్పారావు కుట్టుమిషన్ అందజేశారు. పరమేశ్వరరావు, పుల్లారావు, ప్రసాద్, మురళి, నరసింహారావు, సుబ్బారావు, నజీర్, బొంబాయి పాల్గొన్నారు.

వైరాటౌన్ : పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

వైరాలో..

వైరాటౌన్, డిసెంబర్ 15 : వైరా మండల, పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. వైరాలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారా వెంకటకృష్ణారావు, కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అవినాష్, వెంకటరమణ, సునీత, రోజా, పద్మజ పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి

ఖమ్మం సిటీ, డిసెంబర్15: క్రీడలతో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య అన్నారు. శ్రీచైతన్య వార్షిక క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం శనివారం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగింది. ఆమె మాట్లాడుతూ.. శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసికంగా ఆరోగ్యంతోనూ, ఉత్సాహంతోనూ తయారవుతారని అన్నారు. మమత రోడ్డులోని శ్రీచైతన్య ఒలంపియాడ్ పాఠశాల ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించింది. పాఠశాల ఏజీఎం జయప్రకాశ్, ప్రిన్సిపాల్ టీఎల్ఎన్ శర్మ, నాగప్రవీణ, ఏడుకొండలు, నీరజ, మురళీమోహన్, రవి కుమార్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ చాంపియన్ షిప్ అందుకుంటున్న మమత రోడ్డు శ్రీచైతన్య విద్యార్థులు

వివేకానందుని జీవితంపై అవగాహన

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

సత్తుపల్లి, డిసెంబర్ 15 : రామకృష్ణ వివేకానంద బావ ప్రచార పరిషత్ 6వ భక్త సమ్మేళనం ఈ నెల 28, 29వ తేదీల్లో సత్తుపల్లిలో జరగనున్నది. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవాసమితి సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో వివేకానందుని జీవిత చరిత్రపై ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు అవగాహన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. చీకటి శ్రీనివాసరావు, గట్టి వాసు, జీ.రామకృష్ణ, పసుపులేటి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చర్చిలకు వితరణ

నగదును అందజేస్తున్న దాతలు

పెనుబల్లి, డిసెంబర్ 15 : మండలంలోని వీఎం బంజర గ్రామంలో ఉన్న సీఎస్ఐ చర్చి, యోహోవా యిరే కల్వరి చర్చిలకు గ్రామానికి చెందిన అడుసుమల్లి ధనలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె భర్త వెంకటేశ్వరరావు, వారి కుమారులు అజయ్‌కుమార్, విజయకుమార్ ఆదివారం రూ.10 వేలు వితరణ అందించారు. దాతలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో రమేష్, కిరణ్‌కుమార్, కాంతయ్య, నిరంజన్‌గౌడ్, పుల్లయ్య, రాజబాబు, చెన్నారావు పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం ఎన్నిక

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 15 : చాంబర్ ఆఫ్ కామర్స్ సత్తుపల్లి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చలసాని సాంబశివరావు, గౌరవ సలహాదారులుగా కొత్తూరు ప్రభాకర్‌రావు, అధ్యక్షుడిగా గుడిమెట్ల గాంధీ, ఉపాధ్యక్షుడిగా దారా కృష్ణారావు, నడిపల్లి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా నడిపల్లి అర్జున్‌రావు, సహాయ కార్యదర్శిగా అడపా సాయికృష్ణ, కృష్ణప్రసాద్, కోశాధికారిగా బోనగిరి చెన్నారావు, సహాయ కోశాధికారిగా రతికంటి సత్యబాబు, కార్యవర్గ సభ్యులుగా ఎం.ఎ.ఫరమేజ్, గుడిపూడి గాంధీ, గుడిమెట్ల కిసోర్, మల్లూరు అంకమరాజులను ఎన్నుకున్నారు. వీరిని సత్తుపల్లి మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన సాంబశివరావు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వైద్యశిబిరం విజయవంతం

వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

వైరాటౌన్, డిసెంబర్ 15 : వైద్యరంగంలో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలని బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు చీకటి భారవి అన్నారు. బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం జరిగే వైద్యశిబిరం విజయవంతమైంది. భవిష్యత్తులో మధ్యతరగతి, ధనికవర్గాల ప్రజలు కూడా కార్పొరేట్ వైద్యం పొందడం భారమవుతుందన్నారు. ప్రముఖ వైద్యుడు చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు వైద్యసేవలు అందించారు. 114 నెలల క్రితం ప్రారంభమైన బోడేపూడి వైద్యశిబిరం విజయవంతంగా ముందుకు సాగుతున్నదని అన్నారు. కార్యక్రమంలో సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, రజిత, రజిని, మోహన్ రావు, రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌కు గురుబ్రహ్మ అవార్డు

ఎర్రుపాలెం, డిసెంబర్ 15 : మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావుకు గురుబ్రహ్మ పురస్కారం లభించింది. కాకతీయ యూనివర్సిటీలో ప్రభుత్వ పాలనశాస్త్ర విభాగం ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావుకు సెయింట్ మదర్‌థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం వారు అవార్డు అందించారు. పలువురు రాజకీయ నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు రీసెర్చ్ స్కాలర్స్, డాక్టరేట్స్, ఉద్యోగులు శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.

ఎస్‌పీకే విధానంలో సాగు చేయాలి

మాట్లాడుతున్న విజయ్‌రామ్

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 15: సుభాష్ పాలేకర్ కృషి(ఎస్‌పీకే) విధానంలో సాగు చేసేందుకు యువ రైతులు మొగ్గు చూపాలని ప్రముఖ ప్రకృతి వ్యవసాయ రైతు విజయ్‌రామ్ అన్నారు. రైతుబంధు మాజీ సమితి రాష్ట్ర నాయకుడు నల్లమల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నగరంలోని ఈఆర్‌ఆర్ గార్డెన్‌లో ఆదివారం రైతు సదస్సు జరిగింది. సుభాష్ పాలేకర్ ప్రథమ శిష్యుడు, ప్రకృతి రైతు విజయ్‌రామ్ మాట్లాడుతూ.. భూమికి విష రసాయనాలు ఇచ్చి, ప్రకృతిలోని సమస్త జీవ రాశుల మనుగడను, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే వ్యవసాయ విధానాలకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. భూమి ఆరోగ్యాంగా ఉన్నప్పుడే.. అందులోని పంటలతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అధిక దిగుబడుల కంటే ప్రజారోగ్యమే ప్రథమ ప్రాధాన్యంగా భావించాలని కోరారు. ఫిబ్రవరి 15 నుంచి 24వ తేదీ వరకు హైదరబాద్‌లో జరిగే సుభాష్ పాలేకర్ శిక్షణ తరగతులకు రైతులంతా తరలిరావాలని కోరారు. రైతు సంఘం నాయకులు మాదినేని లక్ష్మి, నరేంద్ర స్వరూప్, కుతుంబాక మాధవి, వెంకటరామిరెడ్డి, రాణా ప్రతాప్, చెరుకూరి రామారావు, అనుముల రామిరెడ్డి, శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల సందర్శన

కేజీబీవీని సందర్శించిన శ్రీనివాసరావు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 15: జిల్లాలోని కామేపల్లి, సింగరేణి కేజీబీవీలను ఆదివారం ఇన్‌చార్జ్ డీఈవో చావా శ్రీనివాసరావు తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమ్మెలో ఉన్నందున సిలబస్, ఇతర వివరాలను సేకరించారు. బియ్యం, కూరగాయాలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. వంట సిబ్బందితో మాట్లాడారు.

'ఇళ్ల పోరు న్యాయమైనదే'

మాట్లాడుతున్న డాక్టర్ జతిన్ కుమార్

రఘునాథపాలెం, డిసెంబర్15: ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల వినోభానగర్ కాలనీలో ఇళ్ల స్థలాల కోసం పేదలు చేస్తున్న పోరాటం న్యాయమైనదేనని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జతిన్ కుమార్, యూసీఆర్ఐ(ఎంఎల్) సీనియర్ నాయకుడు పడిగ యర్రయ్య అన్నారు. కాలనీ ఏర్పాటు 6వ వార్షికోత్సవ సభ ఆదివారం గ్రామీణ పేదల సంఘం నగర శాఖ ఆధ్వర్యంలో జరిగింది. జతిన్‌కుమార్, యర్రయ్య మాట్లాడుతూ. 2014 ఏప్రిల్‌లో భూదాన యజ్ఞ బోర్డ్ ప్రొసీడింగ్స్ ద్వారా ఇళ్ల స్థలాలు లేని వారు ప్లాట్లు అందుకున్నారని చెప్పారు. వారు అక్కడ గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని చెప్పారు. వారికి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని విమర్శించారు. ఈ కాలనీపై రాష్ట్ర ప్రభుత్వానికి చిన్న చూపు తగదని అన్నారు. అధికారులు ఇకనైనా స్పందించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్లాట్లు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి విజయేందరావు, నాయకులు పొలెబోయిన ముత్తయ్య, దండా లింగయ్య, బాణాల లక్ష్మణాచారి, కల్తి రామచంద్రయ్య, సోందుమియా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో కార్మికుడు మృతి

గ్రీన్‌ఫీల్డ్ హైవే అధికారుల నిర్లక్ష్యం

వేంసూరు, డిసెంబర్ 15 : గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల వద్ద పనిచేసే కార్మికులకు రక్షణ లేకుండా పోయింది. ఎటువంటి రక్షణ కవచాలు లేకపోవడంతో విద్యుత్‌షాక్‌తో కార్మికుడు మృతిచెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని వేంసూరు-ఎర్రగుండపాడు గ్రామాల మధ్య ఎన్టీఆర్ కెనాల్‌పై 11కేవీ విద్యుత్‌వైర్లు ఉన్నప్పటికీ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారు. సదరు కేఎంవీ కంపెనీ సైట్ ఇంజినీర్లు కానీ, గ్రీన్‌ఫీల్డ్ హైవే అధికారులు కానీ కార్మికులకు తగిన రక్షణ కవచాలను ఇవ్వలేదు. ఆదివారం కాంట్రిట్ మిషన్ 11 కేవీ వైర్లకు తగలడంతో వైరు తెగి అక్కడే పనిచేస్తున్న విజయనగరం జిల్లా వంగర మండలం మగ్గుర గ్రామానికి చెందిన రెడ్డి భాస్కర్‌రావు(37)పై పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వేంసూరు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కొవ్వూరు రైల్వేలైన్ మంజూరుపై హర్షం

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): కొవ్వూరు రైల్వే లైన్ మంజూరుపై భద్రాచలం-కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగాచార్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రకాశం స్టేడియం ఎదురుగా ఉన్న తమ కార్యాలయంలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఈ రైల్వే లైన్‌కు కేంద్రం రూ. 2155 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ రైల్వే లైన్ కోసం తమ కమిటీ 1984 నుంచి వివిధ రూపాల్లో పోరాటాలు సాగించిందని చెప్పారు. భవిష్యత్తులో కొత్తగూడేనికి రైల్వే జంక్షన్ వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే సత్తుపల్లి వరకు సింగరేణి బొగ్గు రవాణాకు ట్రాక్ వేసినట్లు చెప్పారు. కొవ్వూరు రైలు కోసం మరో ట్రాక్ వేస్తారని అన్నారు. కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, బాసిత్, పవన్‌కళ్యాణ్ పాల్గొన్నారు.

సింగరేణికి ఎనర్షియా ఫౌండేషన్ అవార్డు

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 15: పర్యావరణ హిత సుస్థిర మైనింగ్‌తోపాటు సంప్రదాయేతర విద్యుత్ రంగంలో అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా సింగరేణికి జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. మన దేశంతోపాటు, దక్షిణాసియాలో సుస్థిర ఇందన, పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సంస్థలను ఎనర్షియా ఫౌండేషన్ ప్రతి ఏటా ఎంపిక చేసి పురస్కారాలను ప్రదానం చేస్తుంటంది. ఈ ఏడాది, 'ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టేనబుల్ కోల్ మైనింగ్ ఆపరేటర్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అడాప్షన్' కేటగిరిలో సింగరేణిని ఎంపిక చేసింది. ఈ నెల 20న విశాఖపట్నంలో పురస్కార ప్రదానోత్సవం ఉంటుంది.

ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

పాల్వంచ రూరల్, డిసెంబర్ 15: మండలంలోని కారెగట్టు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆదివారం సందర్శించారు. ధాన్యం నిల్వ వివరాలను కేంద్రం ఇన్‌చార్జ్ నుంచి తెలుసుకున్నారు.

పుట్‌పాత్, సైడ్‌డ్రైన్లకు శంకుస్థాపన

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

మధిర, డిసెంబర్ 15 : మధిర మున్సిపాలిటీలోని రైల్వే పాతగేటు సమీపంలో గల ఆర్‌వీ కాంప్లెక్స్ నుంచి పట్టణ శివారు వరకు రూ.19 కోట్ల వ్యయంతో పుట్‌పాత్, సైడ్‌డ్రైన్ల నిర్మాణ అభివృద్ధి పనులకు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, కమిషనర్ సంపత్‌కుమార్, తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ డీఈ శంకర్‌రావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పోడుభూములకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి

పోడు భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఫారెస్టు అధికారులు అనుమతి ఇవ్వడం లేదని, విద్యుత్ సౌకర్యం లేక రైతులు నష్టపోతున్నారన్నారు. మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావు, పాతపునేని వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

క్రీడాకారులకు జెర్సీల వితరణ

క్రీడాకారులకు జెర్సీలను అందజేసిన దృశ్యం

ఎర్రుపాలెం, డిసెంబర్ 15 : మండల సీఎం కప్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా పోటీలకు ఎంపికైన 65మంది క్రీడాకారులకు రూ.50 వేలు విలువ చేసే జెర్సీలను కేపీఆర్ హోమ్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి అందజేశారు. ఆదివారం ఎర్రుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాకారులకు ఇచ్చారు. కార్యక్రమంలో నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, వెంకటకృష్ణారావు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : చావా రవి

సభలో మాట్లాడుతున్న చావా రవి

సత్తుపల్లి, డిసెంబర్ 15 : ఉద్యోగ, ఉపాధ్యాయుల ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా హామీలను నెరవేర్చి న్యాయం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఆరో మహాసభల సందర్భంగా ఆదివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ఈపీ నూతన జాతీయ విద్యావిధానం 2020 రద్దు చేసి రాజ్యాంగ ఆశయాలకు అనుగుణంగా శాస్త్రీయ విద్యావిధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీ.రాజు, పారుపల్లి నాగేశ్వరరావు, వీవీ రామారావు, జేఎస్ఆర్ రమేష్, నిర్మల్‌కుమారి, రాంబాబు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల కార్యవర్గం ఎన్నిక

వైరారూరల్, డిసెంబర్ 15 : వైరా మండల పంచాయతీ కార్మికుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గొల్లపూడి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పంచాయతీ కార్మికుల ఆత్మీయ సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆళ్ళ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా తేళ్లూరి రాజేష్, కార్యదర్శిగా కొరివి శ్రీను, కోశాధికారిగా గొర్రెముచ్చు రాకేష్, సలహాదారులుగా మహేష్, వెంకటనారాయణరెడ్డి, లక్ష్మాచారి, కొండలు తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.